జిల్లాలో 13.6 మిల్లీ మీటర్ల వర్షపాతం

ప్రజాశక్తి -కొవ్వూరు:
బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో జిల్లాలో పలుచోట్ల వర్షం కురిసింది. గడిచిన 24 గంటల్లో జిల్లాలో 13.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. కడియంలో అత్యధికంగా 49.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. తాళ్లపూడిలో 40, ఉండ్రాజవరంలో 23.6 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. నిడదవోలులో 15.6, గోపాలపురంలో 14.6, రాజమహేంద్రవరం రూరల్, నల్లజర్ల మండలాల్లో 12.6 చొప్పున, కొవ్వూరులో 12.2, చాగల్లులో 10.4, అనపర్తిలో 7.2, రంగంపేటలో 4.6, రాజమహేంద్రవరం అర్బన్‌లో 4.2, రాజానగరం సీతానగరం మండలాల్లో 2.2 మిల్లీమీటర్ల చొప్పున, కోరుకొండ, గోకవరం, దేవరపల్లి మండలాల్లో 1 మిల్లీమీటరు చొప్పున వర్షం కురిసింది.

రుణాలకు రెన్యువల్ కష్టాలు

- పూర్తిగా నగదు చెల్లించాలంటూ మెలిక
- ఆందోళనలో అన్నదాతలు
- ప్రయివేటు వ్యక్తుల వద్ద వడ్డీలకు అప్పులు



ప్రజాశక్తి – రాజమహేంద్రవరం ప్రతినిధి
ఖరీఫ్ సాగు ప్రారంభంలోనే రైతులను ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నాయి. వ్యవసాయ రుణం మంజూరు ప్రహసనంగా మారింది. కొత్త విధానం అమల్లోకి వచ్చిందంటూ బ్యాంకర్లు రైతులకు అనేక కొర్రీలు పెడుతున్నారు. రైతులు తీసుకున్న రుణాలకు పూర్తిగా నగదు చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని చెబుతుండటంతో ఆందోళనకు గురవుతున్నారు. దీంతో కొందరు అప్పులు చేసి రెన్యువల్ చేస్తే మరి కొందరు ఏమి చేయాలో తెలిక అయోమయంలో పడ్డారు.
జిల్లాలో జాతీయ, ప్రాంతీయ సంస్థలకు చెందిన వివిధ బ్యాంకుల శాఖలు సుమారు 245 వరకూ ఉన్నాయి. ఆయా బ్యాంకుల శాఖల్లో సుమారు 30 లక్షల ఖాతాలున్నట్లు అధికారుల అంచనా. వ్యవసాయ రుణాలు ప్రతి ఏటా రూ.వేల కోట్లు మంజూరు చేస్తుంటాయి. అయితే వ్యవసాయ ఆధారిత రుణాల విషయంలో బ్యాంకర్లు చిన్న చూపు చూస్తున్నారు. గతంలో బ్యాంకుల్లో వ్యవసాయ, బంగారు రుణాలకు రెన్యువల్స్‌కు వెళ్తే ఇబ్బందులు పెట్టేవారు కాదు. వడ్డీ వరకు చెల్లించుకుని రెన్యువల్ చేసే వారు. లేకుంటే భూ విలువ బంగారు విలువ ప్రకారం తీసుకున్న రుణానికి ఏటా 5 నుంచి 10 శాతం వరకూ పెంచుతూ వడ్డీ జమ చేసుకునేవారు. ఇలా రైతులు ఇబ్బందుల లేకుండా రెన్యువల్ సదుపాయం కల్పించేవారు. ఈ ప్రక్రియ గంట, గంటన్నర వ్యవధిలో జరిగిపోయేది.
ఇప్పుడు అలా కాకుండా వ్యవసాయ రైతులు, రుణదారులకు సవాళ్ల ఆంక్షలు పెడుతున్నారు. జిల్లాలో 25 శాతం మంది వ్యవసాయదారులు జిల్లాపై ఆధారపడి సాగు చేస్తున్నారు. ఆయా కుటుంబాల బతుకు తెరువు కోసం పట్టాదారు పాసు పుస్తకాలు, బంగారు ఆభరణాలు బ్యాంకుల్లో కుదువపెట్టి రుణాలు తీసుకుంటున్నారు. ఆ రుణాలు ద్వారా వ్యవసాయం చేసుకుంటున్నారు. బోరు వేసుకోవడం, కొత్తరకం పంటలు పండించటం సాగుకు అవసరమయ్యే ఖర్చులను భరించేందుకు బ్యాంకుల్లో అప్పులు చేస్తున్నారు. ఆ పై వాటిని విడిపించేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. అయితే పంట బాగా పండి మంచి ధర ఉంటే రైతు వాటిని విడిపించుకునేందుకు వెనకడుగు వేయటంలేదు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఏటా నష్టాలు ఎదురైతే ఆర్థికంగా కుదేలవుతున్నారు. ఈ పరిస్థితులలో రెన్యువల్స్ కొత్త కష్టాలను తెచ్చిపెడుతోంది. జిల్లాలో ప్రస్తుతం 10 శాతం బ్యాంకులు మినహా మిగిలిన బ్యాంకులు రెన్యువల్ విషయంలో రుణదారులను ముప్పతిప్పలు పెడుతున్నాయి. తీసుకున్న రుణానికిచ్చిన గడువు తీరిందని మెసేజ్‌లు రావటంతో బ్యాంకులకు రుణదారులు పరుగులు పెడుతున్నారు. అక్కడికి వెళ్లాక బ్యాంకర్లు రెన్యువల్ చేసుకోవాలంటే తీసుకున్న మొత్తం చెల్లించాలని వడ్డీ డబ్బులు చెల్లింపులతో రెన్యువల్ చేయడం ఇకపై కుదరదని స్పష్టంగా చెప్పేస్తున్నారు. దీంతో వడ్డీ భారం పడుతుందని చాలా మంది అష్టకష్టాలు పడి రెన్యువల్ చేయించుకుంటున్నారు. కొన్ని బ్యాంకులు తీసుకున్న రుణాలుపూర్తి స్థాయిలో చెల్లించిన రుణాలు ఇవ్వడంలేదు. సిబిల్, కెవైసిఇతర వివరాల సాకు చూపి జాప్యం చేస్తున్నారు. గట్టిగా తిరగబడితే ఆర్‌బిఐ రూల్స్ అంటూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు.ఈ పోరు పడలేక రెన్యువల్‌చేసుకనేందుక చాలా మంది ముందుకు రావటంలేదు. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని రెన్యువల్స్‌కు ఇబ్బందులు లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

అప్పు చేసి రెన్యువల్ చేయించాను

వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నాను. పదేళ్ల నుంచి బ్యాంకులో రుణం తీసుకుంటున్నాను. ప్రతి ఏటా వడ్డీ చెల్లించి రెన్యువల్ చేయించుకుంటున్నాను. తాజాగా మొత్తం నగదు చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని బ్యాంకు మేనేజరు తెలిపారు. అదేంటని అడిగితే రూల్స్ మారాయని జవాబిచ్చారు. దీంతో చేసేది లేక రూ.1లక్ష ప్రైవేట్ వ్యక్తుల దగ్గర వడ్డీకి తెచ్చుకుని బ్యాంకులో రుణం రెన్యువల్ చేయించాను.
- జి.వెంకట రమణ, రైతు,తొర్రేడు,రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో వ్యవసాయ రుణాలు ఇలా

సీజన్	లక్ష్యం (రూ.కోట్లలో)	మంజూరు (రూ.కోట్లలో)	శాతం
2024 ఖరీఫ్	4212	2509	60.90
2024 రబీ	2863	361	12.60

600 హెక్టార్లలో కోకో సాగు

సమావేశంలో కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్
జిల్లాలో 600 హెక్టార్లలో కోకో పంటను సాగు చేసేలా చూడాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో కోకో క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమంపై ఆమె అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భ:గా కలెక్టర్ మాట్లాడారు. లక్ష్యం మేరకు రైతులను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కొబ్బరి, ఆయిల్ పామ్ పంటల్లో అంతర పంటగా వేసే కోకో తోటలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. ప్రతి నెలా రైతుల్లో అవగాహనా కల్పించడం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. రైతుల క్షేత్ర సందర్శన (ఫార్మర్ విజిట్స్) తప్పక ఉండాలని చెప్పారు. ఈ మేరకు కార్యాచరణ సిద్ధం చేసుకుని రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆసక్తి కలిగిన రైతుల సామర్థ్య పెంపునకు కృషి చేయాలని ఆదేశించారు. దేవరపల్లి, చాగల్లులో నర్సరీల ఏర్పాటు సాధ్యా సాధ్యాలను పరిశీలించాలన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను(ఎఫ్‌పిఒ) నాబార్డ్, నాఫెడ్, ఎన్‌సిడిసి, ఎపిఎంఎఎస్ వంటి ఏజెన్సీల సహకారంతో ఏర్పాటు చేయాలన్నారు. అది వీలుకాని పక్షంలో కోకో సహకార సంఘాల ఏర్పాటు సాధ్యా సాధ్యాలను పరిశీలించాలని చెప్పారు. రెండు ప్రాసెసింగ్ యూనిట్లు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

మట్టి అవసరం లేకుండా వ్యర్థాల నుంచి తయారు చేసిన కంపోస్టుతో మొక్కలను పెంచే ప్రాజెక్టు గురించి కలెక్టర్ చర్చించారు. గృహ వ్యర్థాలు, ఆహార వ్యర్థాలు, మున్సిపల్ వ్యర్థాల సాయంతో తయారు చేసిన కంపోస్ట్ మొక్కల పెంపకానికి ఎలా ఉపయోగపడుతుందో కేరళకు చెందిన డాక్టర్ మనోజ్ వివరించారు. దీనిని జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలియజేశారు. నర్సరీల్లోని పూల వ్యర్థాలు, రైతు బజార్లు, కళ్యాణ మండపాలు, హోటళ్లు, గ్రామపంచాయతీల లోని వ్యర్థాలను సేకరించి మొక్కల పెంపకానికి వినియోగించాలని, దీనిపై పూర్తిస్థాయిలో ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి పి.సుజాతకుమారి, జిల్లా సూక్ష్మ సేద్య అధికారి ఎ.దుర్గేష్, జిల్లా పశు సంవర్థక అధికారి డాక్టర్ ఎ.శ్రీనివాసరావు, ఉద్యాన అధికారి అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు

యుటిఎఫ్ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం
ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లకు సంబంధించి ఉపాధ్యాయుల సహాయార్థం రాజమహేంద్రవరం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో హెల్ప్ డెస్క్‌ను ప్రారంభించారు. దీన్ని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, ఎ.షరీఫ్ మాట్లాడారు.ఉపాధ్యాయుల బదిలీలు, ఉద్యోగోన్నతులకు సంబంధించి ఉపాధ్యాయ సంఘాలు, ప్రభుత్వం మధ్య ఏర్పడిన ప్రతిష్ఠంబన తొలగి, వీటి నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేయడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సందేహాలు నివృత్తి చేసేందుకు, మార్గ నిర్దేశం చేయడానికి, దరఖాస్తు పెట్టడంలో సాయం కోసం ఈ హెల్ప్ డెస్క్‌లను ప్రారంభించామన్నారు. జిల్లాలో కోరుకొండ, ఉండ్రాజవరం, గోకవరం, నిడదవోలు తదితర ప్రాంతాల్లో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సేవలను ఉపాధ్యాయులు వినియోగించుకోవాలని కోరారు. 9989982503, 9989982503 ఫోన్ నెంబర్లలో సంప్రదించొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ వర్మ, ప్రసాదరావు, జిల్లా కార్యదర్శులు కె.రమేష్‌బాబు, ఎన్.రవిబాబు, దయానిధి, మనోహర్, ప్రకాశరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

హెల్ప్ డెస్క్‌ను ప్రారంభిస్తున్న అరుణకుమారి

సైనిక్ స్కూల్ ఫలితాల్లో ఎస్‌విఎస్ హవా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం
ఆలిండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షా ఫలితాల్లో ఎస్‌విఎస్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు మెరుగైన ప్రతిభను కనబర్చారు. 9వ తరగతిలో ప్రవేశానికి చౌదరి లీలాచంద్ర 348, స్వరూప్ 302, కర్రి లాస్య 306, 6వ తరగతిలో ప్రవేశానికి మణిదీప్ 267, జోత్స్న 258, ప్రణీత్ కుమార్ 247, పవన్ కార్తీక్ 239, జోసెఫ్ డేనియల్ 223, సాత్విక్ 223, వడ్లమూడి సంజయ్ 204, కచ్చులా లాస్య 223, మణిదీప్ కుమార్ 203, శ్రీ దీపక్ 201 మార్కులు సాధించారు. 200 దాటిన విద్యార్థులు 15 మంది ఉన్నారు. త్వరలో కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుందని కోచింగ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

జవహర్‌కు ఎంఆర్‌పిఎస్ నాయకుల సత్కారం

ప్రజాశక్తి - కొవ్వూరు
ఎస్‌సి కమిషన్ ఛైర్మన్‌గా ఎంపికైన మాజీ మంత్రి కెఎస్.జవహర్‌ను ఎంఆర్‌పిఎస్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జవహర్‌ను గజమాలతో సత్కరించారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు వేమగిరి శివ, పెందుర్తి సునీల్ ఆధ్వర్యంలో నాయకులు కలిశారు. జవహర్‌కు అభినందనలు తెలిపారు.

నేటి నుంచి 27వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - చాగల్లు
చాగల్లు మండలంలో ఈ నెల 23 నుంచి 27 వరకూ కొన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారి ఎస్.త్రిమూర్తులు తెలిపారు. ఆర్‌డిఎస్‌ఎస్ వర్క్స్, కొత్త లైను వేయడం నిమిత్తం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు చంద్రవరం, మార్కొండపాడు, గౌరిపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు అందరూ సహకరించాలని కోరారు. గౌరిపల్లి, మల్లవరం, చంద్రవరం, మార్కొండపాడు గ్రామాలకు త్రీఫేస్ సరఫరా ఉదయం 4 గంటల నుంచి 8 గంటల వరకు, మిగిలిన బ్యాలెన్స్ మధ్యాహ్నం 2 గంటల నుంచి సరఫరా చేస్తామని ఆయన తెలిపారు.

హేతుబద్ధంగా ఓటర్ల జాబితా : డిఆర్‌ఒ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్
ఓటర్ల జాబితా హేతుబద్ధత కలిగి ఉండేలా చర్యలు తీసుకుంటామని డిఆర్‌ఒ టి.సీతారామమూర్తి తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని డిఆర్‌ఒ చాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1,581 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. వాటిలో 1,191 కేంద్రాల్లో 1,200 మందికి కంటే తక్కువ ఓటర్లు ఉన్నారన్నారు. మిగిలిన 390 పోలింగ్ కేంద్రాల్లో 1200 పైబడి ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. వీటిని హేతుబద్ధీకరణ ప్రక్రియ ద్వారా సమాంతరంగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన కోసం రాజకీయ పార్టీల సూచనలు సలహాలు స్వీకరిస్తామన్నారు. జిల్లాలో 16,21,270 మంది ఓటర్లు ఉండగా పురుషులు 7,91,204 మహిళలు 8,29,970 మంది, ఇతరులు 96 మంది ఉన్నారని తెలిపారు. పిడబ్ల్యుడి ఓటర్లు 19,559, విఐపి ఓటర్లు 2,791, విదేశీ ఓటర్లు 461 మంది ఉన్నారన్నారు. జనవరి 6 నుంచి ఇప్పటి వరకు ఫారం 6, 7, 8ల ద్వారా 10,630 దరఖాస్తులు స్వీకరించామన్నారు. వాటిలో 10,020 దరఖాస్తులను పరిష్కరించామన్నారు. ఇంకా 610 పరిష్కరించాల్సి ఉందన్నారు. అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో ఓటర్ల జాబితా హేతుబద్ధత కలిగి ఉండేలా చర్యలు తీసుకోవడం కోసం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిటీ వేస్తామన్నారు. నిడదవోలు, కొవ్వూరు నియోజక వర్గాలకు తప్ప మిగిలిన నియోజక వర్గాలలో కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. అంతకు ముందు జిలా కలెక్టర్లు అసెంబ్లీ నియోజక వర్గాల ఇఆర్‌ఒలతో పెండింగ్ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వైసిపి నుంచి టి.దేవదానం, టిడిపి నుంచి ఎం.శివసత్య ప్రసాద్, జెఎస్‌పి నుంచి ఎ.శ్రీనివాసరావు, సిపిఎం నుంచి పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న డిఆర్‌ఒ

ఎండియు వ్యవస్థ రద్దు ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి - నిడదవోలు
ఎండియు వ్యవస్థ రద్దు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జువ్వల రాంబాబు గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఎండియు వ్యవస్థను కొనసాగిస్తూనే, రేషన్ షాపుల వద్ద కూడా సరుకులు సరఫరా చేయాలన్నారు. ఎండియు వ్యవస్థలో అవినీతి అక్రమాలు జరిగితే ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలి తప్ప వ్యవస్థనే రద్దు చేయడం తగదన్నారు. అవినీతికి తావులేకుండా ఆధునిక సాంకేతికతతో అనుసంధానం చేయాలన్నారు. ఎండియు వ్యవస్థ వల్ల ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేదన్నారు. వాహనం వచ్చిన సమయంలో కూలి పనులకు వెళ్లిన పేదలకు రేషన్ షాపుల వద్ద సరుకులు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాణ్యమైన సన్నబియ్యం అందించడం ద్వారా బియ్యం అక్రమ రవాణాను చాలా వరకూ అరికట్టొచ్చన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కందిపప్పు, నూనె, చింత పండును రేషన్ డిపోల ద్వారా సరఫరా చేయాలన్నారు

ప్రవీణ్ మృతిపై నివేదిక కోరడం హర్షణీయం

ప్రజాశక్తి - కొవ్వూరు
పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మతిపై 21 రోజుల్లో నివేదిక పంపాలని జాతీయ మైనారిటీ కమిషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఛీఫ్ సెక్రటరీని కోరడం పట్ల లిబరేషన కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ బొంతా శ్యామ్‌రవిప్రకాష్ హర్షం వ్యక్తం చేశారు. జాతీయ కమిషన్ జోక్యంతో వాస్తవాలు బయటకు వస్తాయనే నమ్మకం ఉందన్నారు ప్రవీణ్ పగడాల వ్యక్తిత్వాన్ని కించపరిచే విదంగా ప్రచారం సాగిందన్నారు. సిసి పుటేజీలో కనిపించిన వ్యక్తి ప్రవీణ్ అవునా? కాదా? అనే కోణంలోనూ మైనారిటీ కమిషన్ దర్యాప్తు చేసే అవకాశం ఉందని తెలిపారు. నయాగరా పెట్రోల్ బంక్ దగ్గర ఉన్న పుటేజీని కూడా పరిశీలించాలని రవిప్రకాష్ కోరారు.

పెరవలి ఎంపిడిఒగా పద్మజ

ప్రజాశక్తి - పెరవలి
పెరవలి ఎంపిడిఒగా కోడూరి ఉమారాజ్యలక్ష్మిపద్మజ గురువారం బాధ్యతలు తీసుకున్నారు. ఆమె గతంలో రంపచోడవరంలో ఇఒపిఆర్‌డిగా విధులు నిర్వహించారు. ఉద్యోగోన్నతిపై ఎంపిడిఒగా పెరవలికి వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది వెంకటరమణ, శ్రీనివాస్, శంకర్ తదితరులు ఆమెకు అభినందనలు తెలిపారు.

పెండ్యాలలో విద్యుత్ సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి -నిడదవోలు రూరల్
నిడదవోలు మండలంలోని పెండ్యాల గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. 15 రోజులుగా లో వోల్టేజీతో ఈ ప్రాంత వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయాన్ని గ్రామ నాయకులు మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఆయన విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో అధికారులు స్పందించి గ్రామంలో నాలుగు సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. ఫలితంగా లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రి దుర్గేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

జీవ వైవిధ్య పురస్కారం అందుకున్న చంటి

ప్రజాశక్తి-కడియం
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించే జీవ వైవిధ్య పురస్కారం-2025 ను గురువారం కడియం మండలం మాధవరాయుడుపాలెం సర్పంచ్ అన్నందేవుల వీరవెంకట సత్య నారాయణ(చంటి) ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ చేతుల మీదుగా గురువారం అందుకున్నారు. ప్రపంచ జీవవైవిధ్య దినోత్సవ వేడుకలు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ జీవ వైవిధ్య మండలి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. జీవవైవిధ్య పరిరక్షణ కోసం పాటుపడుతున్న పలువురు విశిష్ట వ్యక్తులకు ఈ సందర్భంగా పురస్కారాలతో సత్కరించారు. ఇందులో భాగంగా చంటికి పురస్కారం అందించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆయన్ని సత్కరించి అవార్డును బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య మండలి అధ్యక్షులు నీలాయపాలెం విజయ్‌కుమార్, కార్యదర్శి పి.రామకృష్ణ, అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి పవన్ కళ్యాణ్ నుంచి పురస్కారం అందుకుంటున్న చంటి

పరీక్షా కేంద్రాల్లో అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం
జిల్లాలో పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతున్న కేంద్రాలను అధికారులు గురువారం తనిఖీ చేశారు. 15 పరీక్షా కేంద్రాల్లో వారు తనిఖీలు నిర్వహించారు. గణితం పరీక్షకు 2,590 విద్యార్థులకు 1,914 మంది హాజరయ్యారని జిల్లా పాఠశాల విద్యా శాఖాధికారి కె.వాసుదేవరావు తెలిపారు. ఓపెన్ స్కూల్ పదవ తరగతి అడ్వాన్సు సప్లిమెంటరీ పరీక్షకు 255 మందికి 145 మంది హాజరయ్యారు. ఇంటర్ అడ్వాన్సు సప్లిమెంటరీ భౌతిక శాస్త్రం, రాజనీతి శాస్త్రం పరీక్షలకు 384 విద్యార్థులకు 219 మంది హాజరయ్యారు. నాలుగు పరీక్షా కేంద్రాల్లో అధికారులు తనిఖీలు నిర్వహించారని ఆయన తెలిపారు.

కార్టూ'నిజం'



పాలకులు వేరైనా విధానాలు అవే తప్పని ఇబ్బందులు

డిప్లమోతో పాటూ ఉద్యోగం

- విజయపథంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జిఎంఆర్ పాలిటెక్నికల్ కళాశాల
- క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 100 శాతం విజయం



వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపల్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం
ప్రయివేటు, కార్పొరేట్ పోటీని తట్టుకుని తనకంటూ ప్రత్యేక స్థానాన్ని నిలుపుకుంది ఆ ప్రభుత్వ కళాశాల. ఇక్కడ చదవితే పట్టాతో పాటూ ఉద్యోగం గ్యారంటీ అంటున్నారు పూర్వ విద్యార్థులు. గతేడాదని జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో నూరుశాతం మంది సాధించిన విజయమే దీనికి నిదర్శనం. నాణ్యమైన బోధనతో విజయపథంలో దూసుకుపోతుంది బొమ్మూరులోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల. కళాశాలలో కోర్సులు, విద్యార్థులకు అందిస్తున్న వసతులు, సాధించిన విజయాలపై ప్రజాశక్తితో పంచుకున్నారు కళాశాల ప్రిన్సిపల్ వి.నాగేశ్వరరావు.
పాలిటెక్నికల్ కళాశాలలో విద్యాపరంగా ఉద్యోగాల కల్పనలో, సామాన్య, మధ్య తరగతి విద్యార్థులకు నమ్మకమైన నేస్తంగా తమ కళాశాల ఉందన్నారు. ఇక్కడ చదివిన ప్రతి విద్యార్థీ పాలిటెక్నికల్ పట్టాతో పాటు క్యాంపస్ సెలక్షన్ ద్వారా మంచి కార్పొరేట్ కంపెనీల్లో ఉద్యోగం సాధించుకుంటున్నారని తెలిపారు. అపార అనుభవం కలిగిన, నిపుణులైన అధ్యాపకులతో బోధన అందిస్తున్నామన్నారు. క్రమశిక్షణ కలిగిన విద్యను అందించడంలో ముందున్నామన్నారు. గతేడాది 127 మందికి 127 మంది క్యాంపస్ సెలక్షన్లలో సెలక్టయ్యి రికార్డు సృష్టించారన్నారు. తమ బోధనకు ఈ విజయమే నిదర్శనమన్నారు. తమ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ వంటి కోర్సులను అందిస్తున్నామని తెలిపారు. ప్రతి కోర్సుకు 60 చొప్పున సీట్లు కేటాయిస్తున్నామన్నారు. రిజర్వేషన్ల ఆధారంగా ఈ సీట్లను భర్తీ చేస్తామన్నారు. ఎస్‌సిలకు 75, బిసిలకు 10 శాతం, ఎస్‌టిలకు 5 శాతం, ఒసి జనరల్‌కు 10 శాతం సీట్లు కేటాయిస్తున్నామని తెలిపారు. పాలిటెక్నిక్ ర్యాంకు ఆధారంగా సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. విశాలమైన తరగతి గదుల్లో, అత్యాధునికమైన ల్యాబులతో భోధన అందిస్తున్నామన్నారు. హాస్టల్ వసతి కూడా ఉందన్నారు. నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం 350 మంది విద్యార్థులు హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్నారని తెలిపారు.
విద్యతోపాటూ ఆటపాటల్లోనూ రాణించేలా తర్ఫీదునిస్తున్నామని తెలిపారు. సువిశాలమైన వాతావరణంలో కళాశాల నిర్మితమై ఉందన్నారు. విశాలమైన మైదానంలో విద్యార్థులు ఆట్లాడుకునేందుకు అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. 2024-25 విద్యాసంవత్సరంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో తమ కళాశాలకు ఇండివిడ్యువల్ చాంపియన్ షిప్ వచ్చిందన్నారు. పాలిటెక్నికల్ కాలేజీల్లో ఎక్కడా లేని విధంగా ఇసిఇ బ్రాంచ్‌కు 2024-25 విద్యా సంవత్సరంతో పాటు మూడు సంవత్సరముల ఎన్‌బిఎ అక్రిడేషన్ వచ్చిందని తెలిపారు. ఈ అకాడమిక్ ఇయర్ మిగిలిన బ్రాంచ్‌లకు కూడా ఎన్‌బిఎ అక్రిడేషన్‌కు వెళ్తామన్నారు.

హాస్టల్ భవనం

ల్యాబ్‌లో విద్యార్థులు

:: కళాశాల ప్రత్యేకతలు ::

1. విశాలమైన ప్రాంగణంలో కళాశాల భవనం
2. నిపుణులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన
3. విద్యతో పాటు ఆటపాటల్లోనూ శిక్షణ
4. సువిశాలమైన ఆటస్థలం
5. అన్ని వసతులతో కూడిన ప్రయోగశాలలు
6. వర్క్‌షాప్‌ల నిర్వహణకు ప్రత్యేక హాలు
7. అన్ని వసతులతో కూడిన డ్రాయింగ్ హాల్స్,
6. వర్చువల్ తరగతి గదులు, లైబ్రరీలు

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన

-కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట -మినీ మహానాడులో మంత్రి అచ్చెన్నానాయుడు

ప్రజాశక్తి - అమలాపురం

ప్రజలు సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం స్థానిక కాపు కళ్యాణ మండపంలో జిల్లా మినీమహానాడు జరిగింది. టిడిపి జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి అధ్యక్షతన జరిగిన ఈ మహానాడులో మంత్రి పాల్గొని మాట్లాడారు. సిఎం చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి, పేదల సంక్షేమం సాధ్యమన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో సిఎంగా ఉన్నప్పుడే చంద్రబాబు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. 2019లో ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టాడని అన్నారు. రాష్ట్రాన్ని తిరిగి ఎలా అభివృద్ధి చేద్దామని సిఎం చంద్రబాబు ఆలోచిస్తే, రాష్ట్రంలో ఏ వనరులను ఎలా దోచుకోవాలి అని జగన్మోహన్ రెడ్డి ఆలోచించాడన్నారు. మద్యం, ఇసుక మాఫియా ద్వారా వేల కోట్ల రూపాయలను పక్కదారి పట్టించారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి విధ్వంసకర పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. ఎపి ఉజ్వల భవితకు 2029లో కూడా సిఎంగా చంద్రబాబుని గెలిపించుకోవాలన్నారు. ఇందుకు మనమంతా ఆయనతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. టిడిపి జాతీయ కార్యదర్శి, మంత్రి లోకేష్ సారథ్యంలో కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. కోటికి పైగా సభ్యత్వాలతో రికార్డు సృష్టించినట్లు వెల్లడించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని ఎంపిపిలు, జడ్‌పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకునేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జడ్‌పి మాజీ ఛైర్మన్ నామన రాంబాబు సూపర్ 6 పథకాలను వివరించి వాటిని అమలు చేయాలని తీర్మాణాన్ని ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎలు దాట్ల బుచ్చిబాబు, అయితా బత్తుల ఆనందరావు, బండారు సత్యానందరావు, వేగుళ్ల జోగేశ్వరరావు, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మెట్ల రమణబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మిని మహనాడులో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

ఎస్‌డిఎం సాహూకు ఘన స్వాగతం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

రాజమహేంద్రవరం డివిజనల్ ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ సత్యనారాయణ సాహూకు ఘన స్వాగతం లభించింది. గురువారం స్థానిక ఎల్ఐసి బ్రాంచ్‌ను మార్కెటింగ్ మేనేజర్ కె.వెంకటేశ్వర్లు, సేల్స్ మేనేజర్ ఎన్ఎస్ఎస్.శర్మ ఆయనతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అమలాపురం ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఇండియా యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు సానబోయిన వీరభద్రరావు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ సాహూ మాట్లాడుతూ డివిజన్లో ఒక ప్రత్యేక స్థానం అమలాపురం బ్రాంచ్‌కి ఉందని, దానిని ఆ స్థానంలో ఉంచేందుకు తన వంతు సహకారాన్ని అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం బ్రాంచ్ మేనేజర్ కె.సుధాకర్‌రెడ్డి, అంబాజీపేట మేనేజర్ రవీంద్రకుమార్, ఎబిఎం వి.ప్రసన్నకుమార్, ఎఒఐ యూనియన్ ట్రెజరర్ బొమ్మ శివస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎ.నాగేంద్రకుమార్, సెక్రెటరీ జి.వినాయకరావు, యూనియన్ ప్రతినిధులు మధు, ఏసుదాస్, శ్రీనివాస్‌గౌడ్, వీరస్వామి, శ్రీనివాసరావు, కెఎన్.శెట్టి, లంకేశ్వరుడు, యోహాన్, రామకృష్ణ పాల్గొన్నారు.

సాహూను సత్కరిస్తున్న ఎల్ఐసి ఏజెండ్స్ అసోసియేషన్

నూతన కార్యవర్గం ఇదే...

అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ది సెంట్రల్ డెల్టా లారీ ఓనర్స్ కల్చరల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం గురువారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అసోసియేషన్ అధ్యక్షునిగా నల్లా శ్రీరాములు, గౌరవ అధ్యక్షునిగా కురచ నాగేశ్వరరావు, ఉపాధ్యక్షునిగా కోరసిక శ్రీనివాసరావు, కార్యదర్శిగా పోలిశెట్టి రాంబాబు, జాయింట్ సెక్రటరీలుగా నల్లా భాస్కరరావు, అల్లూరి బాల సురేంద్రవర్మ, ట్రెజరర్‌గా షేక్ నజరుద్దీన్ ముఖ్య సలహాదారుగా అడపా జనార్ధన్ రావు ఎన్నికయ్యారు. ఈ కార్యవర్గం ఏడాదిపాటు కొనసాగనుంది. నూతనం కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

పర్యావరణ పరిరక్షణే లక్ష్యం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని అంగన్‌వాడీ సాధికారిత రాష్ట్ర కార్యదర్శి మెండి కమల సూచించారు. గురువారం స్థానిక బుద్ధపార్కు ఆవరణలో మెప్మా మహిళా సంఘాల రిసోర్స్ పర్సన్ సమక్షంలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ హితం కోరి ప్రతి మహిళ మొక్కల సంరక్షణను బాధ్యతగా స్వీకరించాలన్నారు. ప్రభుత్వం పర్యావరణ సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిటి మిషన్ మేనేజర్ భాస్కర్, డ్వాక్రా రిసోర్స్‌పర్సన్స్ పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు ప్రత్యక్ష నిర్వహణలో దానవాయిపేట మసీదు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం దానవాయిపేటలోని మదీనా మసీదు తూర్పు గోదావరి వక్ఫ్ బోర్డు ప్రత్యక్ష నిర్వహణలోకి తీసుకుంది. ఈ పరిపాలనా మార్పు 20 మే 2025 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ విషయాన్ని కాకినాడ వక్ఫ్ బోర్డు ఆడిట్ ఇన్‌స్పెక్టర్ షైఫ్ ధ్రువీకరించారు. మత సంస్థల సమర్థమైన నిర్వహణ సంరక్షణలో వక్ఫ్ బోర్డుకు సహకారం అందించాలని కోరుతున్నారు.

డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌ను కలిసిన లీలాకృష్ణ

ప్రజాశక్తి - మండపేట

రాష్ట్ర డిప్యూటీ సిఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను మంగళగిరి ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్, మండపేట నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో పవన్ కల్యాణ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాతో లీలాకృష్ణ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, రైతంగానికి అండగా ఉంటామని తెలిపారు.

ఆరోగ్య సంరక్షణపై గర్భిణులకు అవగాహన

ప్రజాశక్తి - అంబాజీపేట

ఆరోగ్య సంరక్షణపై గర్భిణులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం అంబాజీపేట, ముక్కామల పిహెచ్‌సిల వద్ద వైద్యాధికారులు డాక్టర్ కెఎన్.శ్రీనివాస్, డాక్టర్ టి.దివ్యశ్రీ అధ్యక్షతన ప్రపంచ ఎక్లంప్సియా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కెఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ గర్భిణులు డెలివరీ ముందు లేదా డెలివరీ సమయంలో బిపి ఉంటే వైద్య నిపుణుల సలహా పొందడం తప్పనిసరని అన్నారు. ఎక్లంప్సియా వంటి హానికరమైన సమస్యలు నుంచి మిమ్మల్ని, మీ చిన్నారిని రక్షించుకోవాలని అన్నారు. డాక్టర్ టి.దివ్యశ్రీ మాట్లాడుతూ బిపిని అదుపులో ఉంచుకోవడం, శారీరక, మానసిక, ఒత్తిడిని తగ్గించే ఆరోగ్యకర జీవన విధానాన్ని అనుసరించాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో సిహెచ్ఒలు బి.అప్పారావు, రవికుమార్, ఆయా పిహెచ్‌సిల సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

పట్టణంలో పేకాట శిబిరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ సమీపంలో కనకదుర్గ గుడి వెనకాల పేకాడుతున్న నలుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.24 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

సరస్వతి పుష్కరాలకు స్పెషల్ బస్సు

ప్రజాశక్తి - పెరవలి

సరస్వతీ నది పుష్కరాల నేపథ్యంలో తణుకు డిపో నుంచి ప్రత్యేక సర్వీసును ప్రారంభించామని, ఈ బస్సు 25న తణుకులో బయలు దేరుతుందని డిపో మేనేజర్ బప్పా గిరిధర్ కుమార్ తెలిపారు. వరంగల్ భద్రకాళి, వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరి, కొండగట్టు ఆంజనేయ స్వామి, ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాల మీదుగా వెళుతుందన్నారు. పుష్కర స్నానం తదుపరి రామప్ప దేవాలయ దర్శనం ఉంటుందన్నారు. టిక్కెట్ ధర రూ.2100గా నిర్ణయించామని తెలిపారు. ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం ఉందన్నారు.

పాస్‌పోర్టు పోయినది

నిడదవోలు మండలం, డి.ముప్పవరం గ్రామం, డి.నెం.3-37, కాపురస్తులు, **శ్రీలంక సతీష్, తండ్రి: శ్రీను** అను నాయొక్క **పాస్‌పోర్టు నెం.W2916982** ది.15.05.2025న జిరాక్స్ తీసుకొను నిమిత్తం డి.ముప్పవరం గ్రామం నుండి నిడదవోలు వచ్చుచుండగా దారి మార్గంలో పడిపోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు. తగిన పారితోషకం ఇవ్వబడును.

శ్రీలంక సతీష్, తండ్రి: శ్రీను
ఫోన్: 8142809825

రెండులింకు దస్తావేజులు పోయినవి

తూర్పుగోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, పడమర చోడవరం, గ్రామ నివాసి అయిన, కూచిపూడి వినోద్ కుమార్. తండ్రి వెంకటేశ్వర రావుకు చెందిన. **నం.6991.- 6992.**ర్లు గల లింకు దస్తావేజులు,**8-5-2025.**వ. తేదీ న, చోడవరం నుండి అనంతపల్లి ఫోటో స్టార్ట్ నిమిత్తం మోటార్ సైకిల్ పై వెళుతూ ఉండగా మార్గమధ్యంలో సదరు దస్తావేజులు కలిగిన కవరు పడిపోయింది దొరికిన వారు ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

కూచిపూడి వినోద్ కుమార్
తండ్రి వెంకటేశ్వరరావు. డోర్. నెంబర్: 1-7B. రామాలయం వద్ద. పడమర చోడవరం. నల్లజర్ల మండలం. తూర్పుగోదావరి జిల్లా. ఆంధ్రప్రదేశ్.
పిన్ నెంబర్.534111.
ఫోన్ నెంబర్.9492558999.

ప్రకటన

నా క్లయింటు TATA CAPITAL Limited, రాజమండ్రి రిప్రజెంటెడ్ బై మేనేజర్ వారి సంజాయిషి పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని తూర్పుగోదావరి జిల్లా, తాళ్ళపూడి మండలం, వేగేశ్వరపురం గ్రామ, డోర్ నెం. 6-10 రు కాపురస్తులు తైలం జేయేషు అమ్మిరాజు గారి కుమారుడు తైలం సీతారామాంజనేయులు గారి ది. 23-01-2025 రిజిష్టర్డు కాబడిన దఖలు దస్తావేజు రీత్యా దఖలు పొంది తదాది షెడ్యూలు ఆస్తిని సర్వ, సంపూర్ణ, స్వాధీన హక్కుభుక్తములతో నిర్వివాదముగా అనుభవించుచున్నారు. యిట్టి స్థితిలో ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని తైలం సీతారామాంజనేయులు గారు హామీగా ఉంచి ఋణ సౌకర్యం పొందుట కొరకు TATA CAPITAL Limited, రాజమండ్రి వారికి అభ్యర్ధన చేసియున్నారు. కావున ఎవరికైననూ ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై గాని, ఎవరికైననూ, చట్ట రీత్యా చెల్లదుగు క్లయిములు గాని మరి ఏవిధమైన అభ్యంతరములు గాని ఉన్న యెడల, వారు ఈ ప్రకటన తేది నుండి 07 రోజుల లోపుగా లిఖితపూర్వక ఆధారములతో తెలియపరచగలరు. సదరు గడువు తేదీలోగా చట్ట ప్రకారము చెల్లదగు ఎటువంటి అభ్యంతరములు గాని రాని యెడల, షెడ్యూలు ఆస్థిని నిర్వివాద ఆస్థిగా ఎంచి, నా క్లయింటు షెడ్యూలు ఆస్థిని హామీగా స్వీకరించి, ఋణ సదుపాయము కలుగజేయుదురు. ఆ దర్శిలా వచ్చు ఎట్టి అభ్యంతరములు, క్షయములు గానీ, చట్టపరముగా బైండు చేయజాలవనియు, నా క్లయింటు షెడ్యూలు ఆస్తిపైపొందు హామీ మరియు తనఖా హక్కులను భంగము చేయజాలవనియూ ఇందుమూలముగా తెలియజేయటమైనది.

షెడ్యూలు

1టవ ప్రతి: తూ.గో.జిల్లా, తాళ్ళపూడి (మం), శ్రీ వేగేశ్వరపురం సబ్-రిజిస్ట్రార్ వారి ఆఫీసులో చేరిన, వేగేశ్వరపురం గ్రామ పంచాయితీలో గల వేగేశ్వరపురం గ్రామం తాలూకు రి. సర్వే నెం. 292-1సి రు దాఖలా 344 చ.గ.లలో స్తలంలో తూర్పు వైపు 140 చ.గ.ల స్తలం అందులో గల డోర్ నెం. 6-10 రు దాఖలా 736 చ.అ.ల ఫ్లింత్ ఏరియా గల పెంకుటిల్లుతో కూడిన స్తలము.

2వ ప్రతి: వేగేశ్వరపురం గ్రామం తాలూకు రి. సర్వే నెం. 292-1సి రు దాఖలా 344 చ.గ.లలో స్తలంలో తూర్పు వైపు 185 చ.గ.ల స్తలం అందులో గల డోర్ నెం. 6-10 రు దాఖలా 242 చ.అ.ల ఫ్లింత్ ఏరియా గల ఆర్.సి.సి. డాబా మరియు 50 చ.అ.ల ఫ్లింత్ ఏరియా గల ఆర్.సి.సి. లేవిట్రీ బాత్రూమ్‌తో కూడిన స్తలము.

3వ ప్రతి: వేగేశ్వరపురం గ్రామం తాలూకు రి. సర్వే నెం. 292- 1సి రు దాఖలా 344 చ.గ.లలో స్తలంలో పడమర వైపు 19 చ.గ.ల స్థలము (సమీప డోరు నెం. 6-10 రు).

పి.ఎస్.నాయుడు, అడ్వకేట్
డోర్ నెం. 2-146/1, వేగేశ్వరపురం,
తాళ్ళపూడి మండలం, తూ॥గో॥జిల్లా,
ఫోన్ నెం: 7670943492

నేరాలు ఘోరాలు

శ్యామ్ మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

వేటకు వెళ్లి గల్లంతైన మత్స్యకారుడు మెరుగు శ్యామ్ (19) మృతదేహం గురువారం లభ్యమైంది. ఉప్పాడ నాయకర్ కాలనీకి చెందిన మెరుగు శ్యామ్, వంక ఇసాక్, రామిశెట్టి వీరబాబు సోమవారం అర్ధరాత్రి వేటకు వెళ్లారు. తుపానుకారణంగా అలలు ఉధృతికి బోటు బోల్తా కొట్టడంతో సముద్రంలో పడిపోయిన ఇసాక్, వీరబాబు సురక్షితంగా హోప్ ఐలాండ్ చేరుకున్నారు. శ్యామ్ ఆచూకీ లభ్యం కాకపోవడంతో గల్లంతయ్యాడు. అతడి మృతదేహం కోసం మత్స్యకారులు రెండు రోజుల నుండి సముద్రంలో గాలింపు చేపట్టారు. హోప్ ఐలాండ్ తీరంలో మృతదేహాన్ని గుర్తించి మత్స్యకారులు స్వగ్రామానికి తీసుకొచ్చారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రౌతులపూడి

మండలంలోని రౌతులపూడి, బంగారిపేట రహదారి మధ్య గురువారం ఒక రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందారు. రౌతులపూడి గ్రామానికి చెందిన మోర్ల రమేష్‌బాబు, గేడం ప్రసాద్ బైక్‌పై రౌతులపూడి వస్తుండగా బొలెరో వాహనం ఢీకొనడంతో రమేష్ బాబు రహదారిపై పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. రమేష్ బాబును రౌతులపూడి ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా వైద్యచికిత్స పొందుతూ మృతి చెందారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

చోరీ కేసులో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - శంఖవరం

స్థానిక జెడ్‌పి హైస్కూల్లో రెండు రోజులు కిందట స్కూలు కార్యాలయంలో ఎలక్ట్రానిక్ పరికరాలు చోరీ చేసిన సంఘటనలో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు అన్నవరం పోలీసులు తెలిపారు. శంఖవరం గ్రామానికి చెందిన గామాల అశోక్, బోడపాటి చిన్నోడును అరెస్టు చేసి వారి వద్ద ఆటో సీజ్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ హరిబాబు తెలిపారు.

వాహనాలపైకి దూసుకెళ్లిన కారు

ప్రజాశక్తి-పిఠాపురం

పాదగయ సెంటర్‌లో బుధవారం అర్ధరాత్రి కారు బీభత్సం సృష్టించింది. బైకుపై ప్రయాణిస్తున్న ముగ్గురిని ఢీకొని పాదగయ క్షేత్రం వద్ద నిలిపివుంచిన బైకులపైకి దూసుకెళ్లింది. బైకుపై ఉన్న ముగ్గురికి తీవ్రగాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గాయపడిన వారిని స్థానిక ఇందిరానగర్‌కు చెందిన పి.కృష్ణ, ఎ.వెంకటేష్, కె.మహేంద్రగా పోలీసులు గుర్తించారు. ఈ సంఘటనలో ఐదు బైకులు ధ్వంసం అయ్యాయి. కారులో బెలూన్ ఓపెన్ కావడంతో... కారులో ప్రయాణిస్తున్నవారికి ప్రమాదం తప్పింది. అతివేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హత్య కేసులో నాలుగేళ్ల జైలుశిక్ష

ప్రజాశక్తి -దేవరపల్లి

హత్య కేసులో నిందితునిపై నేరం రుజువు కావడంతో నాలుగేళ్ల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారని ఎస్ఐ వి.సుబ్రహ్మణ్యం తెలిపారు. 2017లో దేవరపల్లి రంగారావు కాలనీలో బందపురం గ్రామానికి చెందిన షేక్ సయ్యద్ బాజీ బావమరిది షేక్ కరీముల్లాను కత్తితో నరికి చంపాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తన భార్య కాపురానికి రావట్లేదని, దీనికి కారణం కరీముల్లా అనే కోపంతో ఈ దారుణానికి ఒడిగట్టి గుర్తించి కోర్టులో హాజరుపరిచారు. నేరం రుజువు కావడంతో నాలుగేళ్ల జైలు, రూ.1500 జరిమానా విధిస్తూ కొవ్వూరు ఫిఫ్త్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి జివిఎల్ సరస్వతి తీర్పు నిచ్చారు. ప్రాసిక్యూషన్ తరఫున పిపి కాకులపాటి వెంకటరమణ వాదించారు.

తల్లి, కుమార్తెకు గాయాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎడిబి రోడ్డులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లి కూతురు గాయపడ్డారు. తాళ్లరేవుకు చెందిన సాహితి ఆదిత్య యూనివర్సిటీలో గురువారం ఎంసెట్ ఎగ్జామ్ రాసి అనంతరం తన తల్లితో కలిసి స్కూటీపై తాళ్లరేవు వెళుతుండగా ఎడిబి రోడ్డులో ఆగి ఉన్న వ్యానును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తల్లీ కూతురు గాయపడ్డారు. హైవే పెట్రోలింగ్ పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో పది మందికి గాయాలు

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 10 మందికి గాయాలయ్యాయి. సీఐ వీరయ్య గౌడ్ తెలిపిన వివరాల మేరకు ఏలూరు జిల్లా ముసునూరు మండలం వెల్పుచర్ల గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన నాగుల వెంకటేశ్వర్లు, నాగుల రాజ్యలక్ష్మి, బి.రఘుబాబు, బి.లక్ష్మీదుర్గ, తాతం రాధ, బి.దేవిక, బి. లోకేశ్వరరావు, బి.చంద్రకళ, ఎన్.పావని టాటా మేజిక్ వ్యాన్ డ్రైవర్ చింతలచెరువు మధు అన్నవరంలో సత్యనారాయణ స్వామి దర్శనానికి బుధవారం రాత్రి బయలు దేరారు. అర్ధరాత్రి సమయంలో జాతీయ రహదారిలోని వైఎస్ఆర్ జంక్షన్ వద్ద ఆగివున్న లారీని ఈ వ్యాన్ ఢీకొంది. ఈ ప్రమాదంలో నాగుల వెంకటేశ్వరావు, నాగుల రాజ్యలక్ష్మి, బి.రఘుబాబు, బి.లక్ష్మీదుర్గ, తాతం రాధ, బి.దేవిక, డ్రైవర్ కు తీవ్రగాయాలయ్యాయి. వీరిని 108లో చికిత్స కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వీరందరూ ఏలూరు ఆశ్రం ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్లారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

అధికంగా మద్యం తాగడంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని నడుపల్లి పంచాయతీ పరిధి నడిపల్లి కోటకు చెందిన చదలవాడ ప్రసాద్(37) మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. మద్యానికి బానిసయ్యాడు. ఆహారం తీసుకోకుండా అధిక మద్యం తాగడంతో స్పృహ కోల్పోయాడు. కుటుంబ సభ్యులు అతన్ని తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. భార్య చదలవాడ అదిలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎ.వెంకటేశ్వరరావు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

అరకు కాఫీ కార్పొరేట్ ఆఫీసు ప్రారంభం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం


తొలి కాఫీ పొడి ప్యాకెట్‌ను కొనుగోలు చేస్తున్న శివరామసుబ్రమ్మణ్యం

స్థానిక గోకవరం బస్టాండ్ శ్రీలత హాస్పిటల్ నాలుగో అంతస్తులో డాక్టర్ అనుసూరి ప్రియాంక, బి.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో అరకు అరోమా కాఫీ కార్పొరేట్ ఆఫీస్ గురువారం ప్రారంభమైంది. డాక్టర్ అనుసూరి శ్రీనివాస్ దీన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడారు. ఈ కార్పొరేట్ ఆఫీస్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఫ్రాంచేజ్‌లు ఇస్తామన్నారు. ముఖ్య అతిథిగా ఎపిఐసిసి మాజీ ఛైర్మన్ శివరామ సుబ్రహ్మణ్యం విచ్చేసి అరోమా ఉత్పత్తులను మొదటిగా కొనుగోలు చేశారు. రెండవ కొనుగోలు దారునిగా కిమ్స్ హాస్పిటల్ డాక్టర్ రామరాజు నిలిచారు. విచ్చేసిన వారందరికీ డాక్టర్ ప్రియాంక అరకు అరోమా కాఫీ ఉత్పత్తుల విశిష్టత వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారికి అరకు కాఫీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు డాక్టర్ కర్రి రామారెడ్డి, క్రెడాయ్ రాష్ట్ర ఛైర్మన్ బి.శ్రీనివాస్, ఆడిటర్ శేషగిరిరావు, అరవింద్, బిసి నాయకులు రెడ్డి రాజు, ఆర్కిటెక్ట్ నరసింహారావు, పద్మలత అనుసూరి, దేసిరెడ్డి బలరాంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

80 కేజీల కల్తీ నెయ్యి స్వాధీనం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఆత్రేయపురం రేవులో శ్రీ లక్ష్మీ డ్రై ఫ్రూట్ షాపునకు చెంది గోడెన్‌లో కల్తీ నెయ్యిని పోలీసులు, రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారంతో గురువారం అధికారులు గోడౌన్‌పై దాడి చేసి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సుమారు 80 కేజీల కల్తీ నెయ్యిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సమాచారాన్ని విఆర్ఒ జ్యోతి అమలాపురం ఫుడ్ సేఫ్టీ అధికారి పి.శ్రీకాంత్‌చౌదరికి అందజేశారు. దీంతో ఆయన గోడౌన్‌కు చేరుకుని 80 కేజీల కల్తీ నెయ్యిని సీజ్ చేసి శాంపిల్స్‌ను సేకరించారు. సంబంధిత శాంపిల్స్‌ను హైదరబాద్‌లోని ప్రయోగశాలకు తరలించారు. ప్రయోగశాల నుంచి వచ్చిన నివేదిక ఆధారంగా సంబంధిత యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

కళాజాతా ద్వారా ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని వల్లూరు హెల్త్ సబ్ సెంటర్ వద్ద గురువారం ఎయిడ్స్ పై వీధి నాటకం ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు కల్చరల్ ఈవెంట్స్ కళా బృందంచే హెచ్ఐవి, ఎయిడ్స్ ఎలా వ్యాప్తి చెందుతుంది, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత, సమాజంలో ఎలా జీవించాలి, ఎయిడ్స్, క్షయ, వ్యాధి సంబంధించి సుఖ వ్యాధులు, తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం పి.స్వర్ణలత, చైల్డ్ లింక్ వర్కర్ జి.సుజాత, కౌన్సిలర్ నాగన్న, రాజశేఖర్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, బడుగువాని లంక

టెండరు నోటీసు

ఆ.క. నెం.03/2025 తేది.22-05-2025

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలంలోని బడుగువానిలంక గ్రామపంచాయతీకి 2025-2026 సంవత్సరమునకు ఈ దిగువ షెడ్యూల్ దాఖల సామాన్లు సప్లై చేయుటకు గాను టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 29-05-2025 తేదీన ఉదయం 11.00 ల వరకు బడుగువాని లంక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతిని మరియొకరిచే గాని టెండర్లు తీసుకొనబడి సదరు సీల్డు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 2.00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండరు ప్రక్రియకు సంబంధించి ఇతర విషయముల కొరకు గ్రామపంచాయతీ పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు.

వ.నెం.	అయిటము వివరములు	టెండర ధరావత్తు
1	2025-26 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన (పి.హెచ్. సామాగ్రి) ముగ్గు, బ్లీచింగ్, హైపోక్లోరైడ్ మరియు ఇతర ప్రజారోగ్య సామాన్లు సప్లై చేయుటకు	రూ. 100/-
2	2025-26 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన (పి.డబ్ల్యూ.ఎస్. సామాగ్రి) చేతి పైపులు మరియు కుళాయి విడి భాగములు సప్లై చేయుటకు	రూ. 100/-
3	2025-26 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన ఎలక్ట్రికల్ సామాగ్రి మరియు విడి భాగములు సప్లై చేయుటకు	రూ. 100/-
4	2025-26 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన స్వీపర్లు, ట్యాంక్ వాచరు	రూ. 100/-

గమనిక: గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు చేయబడును.

సం/- **శ్రీమతి దూలం వెంకటలక్ష్మి**
గ్రామపంచాయితీ,బడుగువానిలంక
ఆలమూరు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

సం/- **శ్రీచింతా వీరవెంకటరెడ్డి**
పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ
బడుగువానిలంక, ఆలమూరు మండలం

IDBI BANK LTD
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
రిటైల్ రికవరి, పైడా ఛాంబర్స్, 9-14-15, వి.ఐ.పి రోడ్డు, సిరిపురం, విశాఖపట్నం-530003, ఎ.పి.

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం **ఐడిబిఐ బ్యాంకు లిమిటెడ్,** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ది రూల్స్) నందలి రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు : శ్రీమతి నెక్కల వెంకటలక్ష్మి గారిని చెల్లించవలసిన బకాయి మొత్తం ది.08-01-2025 నాటికి రూ.4,39,183/- (అక్షరాలా నాలుగు లక్షల ముప్పైతొమ్మిది వేల నూట ఎనభైమూడు రూపాయలు మాత్రమే) (ఋణగ్రహీత/ తనఖాదారు/ హామీదారు నోటీసు తరువాత చెల్లించిన బకాయి తగ్గించబడును)** మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు అనుకోకుండా సంభవించు ఖర్చులు, ఛార్జీలు ఇతర ఖర్చులతో ఈ నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.12-03-2025 న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.
బకాయిసొమ్ము చెల్లించడంలో **ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు**లు విఫలమైనందున సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, చట్టం 2002 సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.19-05-2025 న స్వాధీనం చేసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము **ది.08-01-2025 నాటికి రూ.4,39,183/- (అక్షరాలా నాలుగు లక్షల ముప్పైతొమ్మిది వేల నూట ఎనభైమూడు రూపాయలు మాత్రమే) (ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు నోటీసు తరువాత చెల్లించిన బకాయి తగ్గించబడును)** మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు అనుకోకుండా సంభవించు ఖర్చులు, ఛార్జీలు ఇతర ఖర్చులతో **ఐడిబిఐ బ్యాంకు లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.
సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ 8 ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తనఖావుంచబడిన ఆస్తి యొక్క వివరము
(రిజిస్టర్ దస్తావేజు నెం.4515/2022 ప్రకారం తనఖావుంచబడిన షెడ్యులు ఆస్తి వివరములు):
శ్రీమతి నెక్కల వెంకటలక్ష్మికి చెందిన ఆస్తులు తనఖావుంచబడినవి :
షెడ్యూలు : పెద్దాపురం, వాలుతిమ్మాపురం, పియమ్ఎవై(యు)-వైయస్ఆర్ జగనన్న నగర్ నందు సర్వే నెంబరు : 171 నందు సమీప డి.నెం.12-6-109 లో మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥ల విస్తీర్ణములో 1వ అంతస్థు నందు 430 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాల భాగములోని నిష్పతివాటా కలుపుకొని)ల విస్తీర్ణములో నిర్మించిన బ్లాక్ నెం.సి-12 లోని ఫేజ్ 1 నందు ఒక ఫ్లాట్ నెం.యఫ్‌యఫ్ 6 కు చెందిన అవిభాజ్యపు భాగమైన 22 చ॥గ॥ల విస్తీర్ణముగల భూమికి సంబంధించిన యావదాస్తి. బ్లాక్ హద్దులు (సి-12 బ్లాక్) : ఉత్తరం: సి-9, **దక్షిణం:** రోడ్, **తూర్పు:** సి-11, **పడమర:** రోడ్. **1వ అంతస్థులోని ఫ్లాట్ నెం.యఫ్‌యఫ్ 6 కు హద్దులు : ఉత్తరం:** యఫ్‌యఫ్-5, **దక్షిణం:** శూన్యాకాశము/లిఫ్ట్ ఏరియా, **తూర్పు:** శూన్యాకాశము, **పడమర:** ఉమ్మడి వరండా(1.8 మీ॥). అన్నింటితో కలిపి మరియు ఒకటేకాగల నిర్మాణాలు మరియు నిర్మాణాలు, ప్రస్తుతం మరియు భవిష్యత్తు కలుపుకొని.

తేది : 19-05-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్.

IDBI BANK LTD
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
రిటైల్ రికవరి, పైడా ఛాంబర్స్, 9-14-15, వి.ఐ.పి రోడ్డు, సిరిపురం, విశాఖపట్నం-530003, ఎ.పి.

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం **ఐడిబిఐ బ్యాంకు లిమిటెడ్,** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ది రూల్స్) నందలి రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు : శ్రీమతి సూర్యవతి మానెం గారిని చెల్లించవలసిన బకాయి మొత్తం ది.09-12-2024 నాటికి రూ.4,38,266.40 పై॥ (అక్షరాలా నాలుగు లక్షల ముప్పైఎనిమిది వేల రెండు వందల అరవైఆరు రూపాయలు మరియు పైసలు నలభై మాత్రమే) (ఋణగ్రహీత/ తనఖాదారు/హామీదారు నోటీసు తరువాత చెల్లించిన బకాయి తగ్గించబడును)** మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు అనుకోకుండా సంభవించు ఖర్చులు, ఛార్జీలు ఇతర ఖర్చులతో ఈ నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.11-02-2025 న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.
బకాయిసొమ్ము చెల్లించడంలో **ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు**లు విఫలమైనందున సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, చట్టం 2002 సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.19-05-2025 న స్వాధీనం చేసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము **ది.09-12-2024 నాటికి రూ.4,38,266.40 పై॥ (అక్షరాలా నాలుగు లక్షల ముప్పైఎనిమిది వేల రెండు వందల అరవైఆరు రూపాయలు మరియు పైసలు నలభై మాత్రమే) (ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు నోటీసు తరువాత చెల్లించిన బకాయి తగ్గించబడును)** మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు అనుకోకుండా సంభవించు ఖర్చులు, ఛార్జీలు ఇతర ఖర్చులతో **ఐడిబిఐ బ్యాంకు లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.
సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ 8 ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తనఖావుంచబడిన ఆస్తి యొక్క వివరము
(రిజిస్టర్ దస్తావేజు నెం.3971/2022 ప్రకారం తనఖావుంచబడిన షెడ్యులు ఆస్తి వివరములు):
శ్రీమతి సూర్యవతి మానెంకి చెందిన ఆస్తులు తనఖావుంచబడినవి :
షెడ్యూలు : పెద్దాపురం, వాలుతిమ్మాపురం, పియమ్ఎవై(యు)-వైయస్ఆర్ జగనన్న నగర్ నందు సర్వే నెంబరు : 171 నందు సమీప డి.నెం.12-6-109 లో మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥ల విస్తీర్ణములో 1వ అంతస్థు నందు 430 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాల భాగములోని నిష్పతివాటా కలుపుకొని)ల విస్తీర్ణములో నిర్మించిన బ్లాక్ నెం.సి-17 లోని ఫేజ్ 1 నందు ఒక ఫ్లాట్ నెం.యఫ్‌యఫ్ 7 కు చెందిన అవిభాజ్యపు భాగమైన 22 చ॥గ॥ల విస్తీర్ణముగల భూమికి సంబంధించిన యావదాస్తి. బ్లాక్ హద్దులు (సి-17 బ్లాక్) : ఉత్తరం: సి-16, **దక్షిణం:** రోడ్, **తూర్పు:** రోడ్, **పడమర:** సి-18. **1వ అంతస్థులోని ఫ్లాట్ నెం.యఫ్‌యఫ్ 7 కు హద్దులు : ఉత్తరం:** శూన్యాకాశము/లిఫ్ట్ ఏరియా, **దక్షిణం:** యఫ్‌యఫ్-8, **తూర్పు:** శూన్యాకాశము, **పడమర:** ఉమ్మడి వరండా(1.8 మీ॥). అన్నింటితో కలిపి మరియు ఒకటేకాగల నిర్మాణాలు మరియు నిర్మాణాలు, ప్రస్తుతం మరియు భవిష్యత్తు కలుపుకొని.

తేది : 19-05-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్.